తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 13-5-2025 పేజీ :-20

## జొన్న పంట దిగుబడి అంచనా

**మోమిన్ పేట్ ప్రజా జ్యోతి మే(12) :** పరిధిలోని అమ్రాది కలన్ గ్రామానికి చెందిన రైతు సంగమేశ్వర్ సాగు చేసిన జొన్న పంటను ఏఎస్ఓ సందీప్ రెడ్డి సమక్షంలో వికారాబాద్ ప్లానింగ్ అధికారి మురళి జొన్న పంట దిగుబడి అంచన వేసినట్లు తెలిపారు రైతు సాగు చేస్తున్న జొన్న పంటలో 5/5 మీటర్లలో జొన్న పంటను తీసుకుంటే 35 కేజీలు వచ్చిందన్నారు అందులో ఎకరానికి పచ్చిధాన్యం 50 క్వింటాళ్లు వచ్చినజొన్న పంట దిగుబడి అంచనా వేశామన్నారు మారుతున్న వాతావరణ పర్యావరణల దృష్ట్యా రైతులు పంటను సాగును వ్యవసాయ అధికారులు సూచన మేరకు పంటలను సాగు చేయాలన్నారు కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ భవనం లో 2024-25 రబీకి వరి సేకరణ వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,శాసన మండలి సభ్యులు కూచకుళ్ళ దామోదర్ రెడ్డి,శాసనసభ్యులు కూచకుళ్ళ రాజేశ్ రెడ్డి,చిక్కుడు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణ రెడ్డి లతో ఎక్సైజ్,పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే తూకం వేసి ధాన్యం విలువ తెలిసేలా,డబ్బుల విలువతో

మిగతా 2లో



## అడ్డంగా దోచుకుంటున్న రైస్ మిల్లర్స్

- తక్షణమే మిల్లులపై విచారణ జరిపించాలి.
- రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.
- లేకపోతే ఆందోళన చేపడుతాం.
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి.

2లో

## తరుగు పేరుతో మోసం

- భారీగా ధాన్యం కోత.
- రాంపూర్ లో క్వింటాలుకు ఆరు కిలోలు.
- మరికల్ బాలాజీ మిల్లు లో ఏకంగా ఎనిమిది కిలోలు.
- అంగీకరించకుంటే ధాన్యం దించుకోబోమంటున్న మిల్లర్లు
- మిల్లర్లకే అధికారుల వత్తాసు.
- గత్యంతరంలేక ఇస్తున్న రైతులు.
- సి పి యం జిల్లా కార్యదర్శి యం వెంకట్ రాం రెడ్డి.

2లో






## వైద్యాధికారులు సేవా దృక్పథంతో పని చేయాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ
- స్పీకర్ తో కలిసి వికారాబాద్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

2లో

**వికారాబాద్ ప్రతినిధి, మే 12(ప్రజా జ్యోతి):** వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, సేవా దృక్పథంతో పని చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధుల వ్యయంతో

# అడ్డంగా దోచుకుంటున్న రైస్ మిల్లర్స్

నర్వ మే 12 ప్రజా జ్యోతి : వరి ధాన్యం కొనుగోలు లో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి అన్నారు.సోమవారం నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్ మండలం పసుపుల,నర్వ మండలం రాంపూర్ వద్ద ఉన్న రైస్ మిల్లులను సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి,గోపాల్ బృందం పరిశీలించింది.రాంపూర్ గేట్ వద్ద ఉన్న రైస్ మిల్లు దగ్గర ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మరికల్ మండలానికి చెందిన సాయిబాలాజీ పారాబైల్డ్ రైస్ మిల్,నర్వ మండలం రాంపూర్ సాయిరాం రైస్ మిల్లు యాజమాన్యం వద్ద కొనుగోలులో తరుగు పేరుతో,సంచి తూకం పేరుతో సుమారు 6 నుండి 7 కేజీల వరకు దోచుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ నిబంధనలప్రకారం 40కేజీ ల బస్తాకు 580 గ్రాములు తీయాల్సిఉంది.అంటే క్వింటాలుకు1 కిలో 4 వందల గ్రాములు మాత్రం సంచితూకం క్రింద తగ్గించాలి. కానీ మిల్లర్స్ మాత్రం అందుకు భిన్నంగా 1 క్వింటాలుకు ఆరునుండి ఎడుకిలోల వరకు దోచుకుంటున్నారన్నారు. నర్వ మండలం రాయి కోడ్ గ్రామానికి చెందిన ఒక రైతు 657 బస్తాల వడ్లు తీసుకువస్తే 280.60 క్వింటాళ్లు వచ్చాయి.అయితే అందులో తరుగు,వడ్లు చిన్నగా ఉన్నాయి,ఈ వడ్లు గుజ్జులు అని నామకరణం చేసి దర్జాగా 18.10 క్వింటాళ్ల తగ్గించి బిల్లు ఇచ్చారని రైతు వాపోయారు అన్నారు.ప్రభుత్వ లెక్క ప్రకారం నాలుగు క్వింటాళ్లు మాత్రమే తగ్గించాలి.నన్ను అడిగేది ఎవరు అంటూ 18.10 క్వింటాళ్ల తగ్గించి 262.80 క్వింటాళ్లకు బిల్లు వేసి ఇచ్చారని మొరపెట్టుకున్నాడు. దీనికి సంబంధించి రైతు అడుగుతే అందరికీ అంతే కట్ చేసాము నీకు కూడా అంతే కట్ చేస్తామని ఇబ్బంది పెడుతున్నాడని తెలిపారు.ఈ రకంగా మిల్లర్స్ రైతులను పట్టపగలు దోచుకుంటున్న



సంబంధిత అధికారులు మాత్రం చోద్యంచూస్తు కుర్చుంటు న్నారన్నారు. ఇట్టివిషయం పైన రైతుల పక్షాన అక్కడినుండే సంబంధిత డిఎస్ఓ,కలెక్టర్ పీఎస్ కు ఫోన్ ద్వారా కంప్లైంట్ చేశామన్నారు.వెంటనే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో కలిసి రైస్ మిల్లు లను పరిశీలించి రైతులను దోచుకుంటున్న మిల్లర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతులనుండి దోచుకున్న ధాన్యం డబ్బులు రైతుల ఖాతలో జమచేయాలని, లేకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. పరిశీలన లో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేందర్, సిపిఎం నాయకులు చంద్రాములు ఉన్నారు.

## తాండూర్ పట్టణంలో 3 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**-వెల్లడించిన విద్యుత్ శాఖ డిఈ భాను ప్రసాద్**

తాండూర్ మే 12 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తు పనుల కారణంగా మంగళవారం 13 మే ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు 33 కేవీ విద్యుత్ సరఫరాను మరమత్తుల కారణంగా నిలిపివేయడం జరుగుతుందని తాండూర్ సబ్ డివిజన్ డి ఈ భాను ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో సరఫరా అవుతున్న 33 కెవి సబ్ స్టేషన్ ద్వారా టౌన్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం కొన్ని ప్రదేశాలలో చెట్ల కొమ్మలు తొలగింపు లూసు వైర్లను సరి చేయడం వంటి పనులు ఉన్నందున తాండూరు (మున్సిపాలిటీ ) లోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ కు అంతరాయం ఉంటుందని చెప్పారు. ఇట్టి సమాచారాన్ని పరిగనలోకి తీసుకొని విద్యుత్ వినియోగదా రులు అందరు కూడ విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

## బషీరాబాద్ మండల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడు శంకరప్ప ఉపాధ్యక్షుడు ఎం బాలకృష్ణ**

బషీరాబాద్ మే 12 ప్రజా జ్యోతి :: బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ భవనం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధన కమిటీ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి కమిటీ అంబేద్కర్ భవనం నిర్మాణము గురించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో అధికారికంగా అధికారుల ద్వారానే జయంతి వేడుకలు నిర్వహించాలని ఈ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. బషీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారితో కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంలో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ అంబేద్కర్ సాధన కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఇక్కడికి వచ్చిన వారందరికీ ముందుగా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం బషీరాబాద్ మండలంలో ఎన్నో సంవత్సరాల నుంచి అంబేద్కర్ భవనం గురించి మాట్లాడడం జరుగుతుంది కానీ ఇంతవరకు ఎటువంటి స్పష్టత లేదు కాబట్టి ఇప్పుడు ఈ కమిటీ ద్వారా ఎమ్మెల్యేకు భవనంకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలు జరపడం జరుగుతుంది కానీ అధికారికంగా వికారాబాద్ జిల్లాలో అన్ని మండలాల్లో అధికారుల ద్వారానే అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి

వికారాబాద్ ప్రతినిధి, మే 12(ప్రజా జ్యోతి): జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసు చంద్ర లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు సమాచారం ఇవ్వకుండా ప్రజావాణి గైర్హాజర్ కాకూడదని కలెక్టర్ అధికారుల సూచించారు. ప్రజావాణిలో (68 ) అర్జీలు రాగా ఎక్కువ శాతం భూ సమస్యలు, పెన్షన్లు, హౌసింగ్, వ్యవసాయ రంగానికి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి.

## వైద్యాధికారులు సేవా దృక్పథంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించిన 300 పడకల సౌకర్యం తో కూడిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభం చేశారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్య కళాశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్, వైద్యుల విధుల నిర్వహణ తదితర అంశాలపై వైద్య అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ... జనాభా ప్రాతిపదికన, ప్రజలకు దూరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పునఃపరిశీలించి రోడ్డు భద్రత సమావేశాలను నిర్వహించి బ్లాక్ స్పాట్ లను గుర్తించాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ప్రమాదాలు సంభవించిన క్రమంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఒక్కో దానికి 5.5 కోట్ల నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. డీఎం హెచ్ఓ, సూపరింటెండెంట్ లు జావాబుదారితనంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో సంబంధిత అధికారులు అందుబాటులో లేకుంటే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వేతర ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య పరమైన నిబంధనలకు అనుగుణంగా నడపాలని మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

రసీదు కొనుగోలు కేంద్రంలోనే వారికి అందించాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం సేకరణను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ,ఏ చిన్న పొరపాటుకు సైతం ఆస్కారం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2320,సాధారణ రకానికి రూ.2300 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు,సన్న రకానికి ప్రభుత్వం అదనంగా రూ.500 చొప్పున బోనస్ అందించనుండి దీనిని దృష్టిలో పెట్టుకుని సన్న ధాన్యంలో దొడ్డు రకం వడ్లు కలువకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని,వేర్వేరు కేంద్రాల ద్వారా వీటిని కొనుగోలు చేయాలన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి కోడ్ నెంబర్ కేటాయిస్తూ, ఏ రకం ధాన్యం మిల్లులకు పంపిస్తున్నారన్న వివరాలను ధాన్యం బస్తాలపై రాయాలని దీనివల్ల మిల్లులకు కేటాయించిన ధాన్యం నిల్వల్లో ఏవైనా అవకతవకలు జరిగితే,అవి ఏ కొనుగోలు కేంద్రం ద్వారా కేటాయించబడ్డాయన్నది సులువుగా నిర్ధారణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా,ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్నివెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు,మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని,రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ఉంచాలని,తాగునీరు,వంటి వసతులు కల్పించాలని ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే ధాన్యం తూకం జరిగేలా,ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా చొరవ చూపాలని రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.



## దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమర జవానుకు ఘన నివాళులు

**ప్రజాజ్యోతి/పటాన్ చెరు:** పాకిస్తాన్ ఉగ్రదాడిలో వీరమరణం పొందిన ఆర్మీ అమర జవాన్ మురళి నాయక్‌కు మాదారం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ స్టూడెంట్ జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం జేపీసీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వీర జవాన్ మురళి నాయక్ సైన్యములో చేరాలని అతని తపన ఆయన విరోచిత పోరాటం చిరస్మరణీయం అన్నారు, దేశ రక్షణ కోసం 14 మంది ఉగ్రవాదులను హతమార్చి, తిరుగు ప్రయాణంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ ఈ సందర్భంగా దేశాన్ని కాపాడేందుకు సైనికుల ప్రాణత్యాగాన్ని స్మరించాలన్నారు. భారతీయులు ఐక్యంగా ఉండి యుద్ధ పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, కురుమ దుర్గయ్య, సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇక ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా సులువు

**శేరిలింగంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కీలక మార్పులు ప్రభుత్వం తీసుకు వచ్చింది.ఆస్తుల రిజిస్ట్రేషన్ అంటే చాలా పెద్ద తలనొప్పి వ్యవహారం. రోజంతా నిరీక్షించాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది ప్రభుత్వం. 47 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణలో మొత్తం 144 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. వచ్చే నెల చివరి నాటికి అన్ని చోట్ల ఈ స్లాట్ బుకింగ్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.త్వరగా.. సమర్థవంతంగా సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తారు. సాధారణంగా రోజుకు 48 స్లాట్లు ఉంటే సబ్ రిజిస్ట్రార్ కు పని ఒత్తిడి ఉండదు. అంత కంటే ఎక్కువ స్లాట్లు బుక్ అయ్యే కార్యాలయాల్లో అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉండే కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను, సిబ్బందిని నియమించారు. త్వరలో శేరిలింగంపల్లి, ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా అదనపు సబ్ రిజిస్ట్రార్‌ను నియమించనున్నారు.ప్రభుత్వానికి ఆదాయం కల్పించే వాటిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కీలకంగా ఉన్నాయి. అక్కడ ఉన్న సమస్యల వల్ల ఆదాయం పెరగ డంలేదు. అందుకే ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అనుకుంటోంది.




# మార్కెట్ యార్డ్ లో నిరుపయోగంగా ఆరోగ్య ఉపకేంద్రం

**లక్షలు ఖర్చు చేసి నిర్మించారు సేవలు మరిచారు ..**

**చెట్టు క్రింద పరీక్షలు చేస్తున్న హెల్త్ సూపర్ వైజర్ ..**



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . మే . 12 .(ప్రజా జ్యోతి ) :** దేశంలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ యార్డుగా పేరుగాంచిన బోయినపల్లి మార్కెట్ యార్డ్‌లో గత ప్రభుత్వంలో మార్కెట్ యార్డ్, సిబంది, హమాలీలు, డ్రైవర్లు, వ్యాపారస్తుల తోపాటు స్థానిక ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని లక్షలు వెచ్చించి ప్రభుత్వం నిర్మించి న ఆరోగ్య ఉపకేంద్రం నిరు పయోగంగా పడిఉంది.గత కొన్ని నెలలుగా బోయినపల్లి మార్కెట్ యార్డ్ లోని ఆరోగ్య ఉపకేంద్రం నిర్యుపయోగంగా ఉండటం తో అది వ్యాపారస్తులకు పార్కింగ్ అడ్డాగా మారటం తోపాటు , తాగుబోతుల విశ్రాంతి ఆవాసంగా మారింది. మార్కెట్ యార్డ్ లో ఆరోగ్య ఉపకేంద్రం ఉంటే అత్యవసర సమయాల్లో మార్కెట్ యార్డ్ కు వచ్చిపోయే వ్యాపారస్తులకు , రైతులకు , కూలీలకు వారి కుటుంబ సభ్యులకు ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుంది. ముఖ్యంగా వివిధ జిల్లాలు , వివిధ రాష్ట్రాల నుండి కూరగాయలను తీసుకు వచ్చే రైతులకు డ్రైవర్లకు ఈ కేంద్రము అత్యవసర సమయాలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది , అయితే ఈ ఆరోగ్య ఉపకేంద్రం ప్రస్తుతం నిరుపయోగముగా ఉండటం తో ఏవైనా ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు సంభవిస్తే కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబందిత పాలకులు ఈ ఆరోగ్య ఉపకేంద్రంపై దృష్టి సారించి ప్రజాఆరోగ్యాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అత్యవసర సమయాలలో రోగాలతో ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , పాలకులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉపయోగంలోకి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు. సెంటర్ అందుబాటు లేక చెట్టు క్రింద హెల్త్ సూపర్ వైజర్ .. బోయినపల్లి మార్కెట్ యార్డ్ లో వ్యాపారస్తులకు , రైతులకు , కూలీలకు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ సెంటర్ లేకపోవడం తో సూపర్ వైజర్ మర్యాకెట్ యార్డ్ లో నిరుపయోగంగా వున్నా సెక్యూరిటీ గది బయట సెట్టు క్రింద ప్రతి రోజు ఆరోగ్య పరీక్షలు నిరవహిస్తున్నది , ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లేబర్ కార్డు కలిగి వున్నా దాదాపు పది మందికి చెట్టు క్రిందనే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నది. ఇంత పెద్ద మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తమ శక్తినంతా కూడా కట్టుకుని సేవలందించే వ్యాపారస్తులకు , రైతులకు, కూలీలకు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిరవహించడానికి పరీక్షా కేంద్రం లేకపోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తున్నది. హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకువస్తాము.. చైర్మెన్ ఆనంద్ బాబు. మార్కెట్ యార్డ్ లో ని హెల్త్ సెంటర్ ను అందరికి కోసం త్వరలో అందుబాటులోకి తేవడం తోపాటు సేవలు అందించడానికి కృషి చేస్తాము , ఇక్కడ పనిచేసే రైతులు హమాలీల, వ్యాపారస్తుల ఆరోగ్య రక్షణ కోసం హెల్త్ ను అందుబాటులోకి తీసుకు వస్తాము ఈ విషయమై మార్కెటింగ్ శాఖ మంత్రి ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నామని తెలుపారు



## అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** బల్దియా పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.. సోమవారం రోజు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతి నగర్, పటాన్ చెరు డివిజన్ ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్‌ల పరిధిలో శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పనులపై అధికారులు రోజు వారి తనిఖీలు చేపట్టాలన్నారు. నిధులకు సంబంధించిన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం వహి స్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సర్కిల్ 22 ఈఈ సురేష్, డిఈ లు నరేందర్, దేవదేందర్, ఏఈ లు శివ కుమార్, దివ్య తేజ లు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ నర్సెస్ డే

**హైదరాబాద్, మే 12 (ప్రజా జ్యోతి) :** ఇంటర్నేషనల్ నర్సెస్ డే ను పురస్కరించుకొని సోమవారం కేర్ హాస్పిటల్స్ తమ నర్సింగ్ సిబ్బంది సేవలకు కృతజ్ఞతగా 'మా నర్సులు-మా భవిష్యత్తు-కేర్ యొక్క ఆర్థిక శక్తి' అనే థీమ్ తో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. కార్పొరేట్ కార్యాలయం నుండి ఈ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. మొత్తం నెట్‌వర్క్ ఆసుపత్రులన్నిటిలో ఒకేసారి ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సామాజిక బాధ్యతలో భాగంగా కేర్ హాస్పిటల్స్ వివిధ నగరాలలో అనాథాశ్రమాల్లోని పిల్లల కోసం ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాలు నిర్వహించింది. ఇందులో పిల్లలకు పీడియాట్రిక్ చెకప్‌లు, పోషకాహార సూచనలు, డాక్టర్ కన్సల్టేషన్‌లను అందించింది. కేర్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ డా.విన్సీ అశోక్ త్రిభువన్ నేతృత్వంలో హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్‌లో వేడుకలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసర్ డా.నిఖిల్ మాథుర్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ డా.అమిత్ సింగ్, వెస్ట్, సెంట్రల్ ఇండియా రీజినల్ సీఈఓ హరీష్ త్రివేది, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వినోద్ రామన్ తో పాటు, వివిధ ఆసుపత్రుల హెడ్‌లు, డాక్టర్లు పాల్గొన్నారు.



# శతమానం భవతి..!

**31 వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు**



**నందిగామ, మే 12(ప్రజాజ్యోతి):** భార్యాభర్తల అపురూప బంధానికి ఆదర్శ దాంపత్యానికి నిలువెత్తు రూపం నాడు ఈ సీతారామ చంద్రుల వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన చుక్క పొన్నలత మల్లయ్య దంపతులకు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ రాజాపూర్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి.. ఇద్దరికి గాయాలు

**కాకునూరు గ్రామ శివారులో ఆదివారం జరిగిన ఘటన**



**కేశంపేట మే 12 ( ప్రజా జ్యోతి ) ప్రతినిధి :** పౌల్ట్రీ ఫారంలో కోళ్లకు దానా పోసే యంత్రాన్ని సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు పైన పడి పౌల్ట్రీ ఫారం యజమాని మృతి చెందగా ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన కేశంపేట మండలం కాకునూరు గ్రామ శివారులోని పౌల్ట్రీఫారంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో పాటు వీచిన ఈ దురుగాలులకు పౌల్ట్రీ ఫారం లోని కోళ్ల దాన పరికరం ఒక వైపుకు ఒరిగిపోయింది.అది గమనించిన పౌల్ట్రీ ఫారం యజమాని ఉడిత్యావత్ నీల్య నాయక్ పనిచేసే కూలీలతో కలిసి దాన పరికరాన్ని సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు అందరిపై పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.108 అంబులెన్స్ లో షాద్ నగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ లీల్యా నాయక్(48)మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునిది బాలానగర్ మండలం భయాన గడ్డ తండాలో విషాదం అలుముకున్నాయి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సిఐ నరహరి తెలిపారు. కూలీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## జాతీయ సెయిలింగ్‌లో తెలంగాణకు 4 స్వర్ణాలు

**హైదరాబాద్, మే 12 (ప్రజా జ్యోతి) :** జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు బంగారు పతకాలు సాహా ఆరు పతకాలతో సత్తా చాటారని హైదరాబాద్ యాచ్ క్లబ్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్ రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్ కు చెందిన లాహిరి కొమరవెల్లి అండర్-16 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించిందన్నారు. మొత్తం 9 రేసుల రెగెట్టాలో 4 రేసుల్లో మొదటి స్థానం, రెండు రేసుల్లో రెండో స్థానంతో 13 పాయింట్లతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. అదే స్కూల్‌కు చెందిన తనూజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్‌లు జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగంలో చివరి రోజు రెండు రేసులను గెలిచి నేషనల్ చాంపియన్స్ అయ్యారన్నారు. అండర్-15 బాలుర విభాగంలో బన్నీ బొంగూర్ బంగారు పతకం నెగ్గగా, రిజ్వాన్ మహమ్మద్ రజతం, రవి కుమార్ కాంస్యం గెలిచినట్లు చెప్పారు. మొత్తంగా అండర్-16 సబ్ జూనియర్స్ పోడియంపైకి వచ్చిన ఆరుగురు సెయిలర్లలో ఐదుగురు తెలంగాణ క్రీడాకారులే కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**




**చేవెళ్ల మే 12(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభను గ్రామ కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ కే రామస్వామి హాజరై మాట్లాడుతూ.. 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయి పాలనను కొనసాగిస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ఇప్పటికే గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులకు పింఛను 4 వేలు, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని కౌలు రైతులకు ఇస్తామన్నా డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎరుపెక్కి పోవాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు మీనాక్షి, పాల్గొన్నారు.

**రామన్నగూడెం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక**

రామన్నగూడ గ్రామ కార్యదర్శిగా డి. పాపయ్య సహాయ కార్యదర్శిగా కిష్టయ్య, అన్వర్, కమిటీ సభ్యులుగా బాలయ్య, రఫిక్, యూసుఫ్ నర్సింహులు, తాజ్, అంజయ్య, వడ్డే నర్సింలు, వడ్ల నాగేష్, శ్యామలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిగా భారత ప్రభుత్వం తుదిముట్టించాలి– టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు

**అమర జవాన్లకు ఘన నివాళి**

**శంషాబాద్ లో జర్నలిస్టులు భారీ ర్యాలీ**



**రాజేంద్రనగర్, మే 12 (ప్రజా జ్యోతి) :** ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిగా భారత ప్రభుత్వం తుదిముట్టించాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. పాకిస్తాన్ ఉగ్రమూకలతో యుద్ధం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన భారత అమర జవానులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా,రాజేంద్రనగర్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అమర జవానుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు కలాల్ సుదర్శన్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ దేవేందర్, టిడబ్ల్యుజేఎఫ్ సీనియర్ నాయకులు సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిగా భారత ప్రభుత్వం తుదిముట్టించాలని దానికి భారత ప్రభుత్వానికి జవానులకు జర్నలిస్టులుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, నాయకులు గోపాల్, బిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, నర్సింహ,మాధవచారి, రాజు, శ్రీనివాస్, యాదయ్య, ప్రభాకర్, ప్రవీణ్,జ్ఞానేశ్వర్, ప్రసాద్, విజయ్, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# శంషాబాద్ లో మద్యం మత్తులో యువకులు హల్చల్

**కారును ఓవర్టేక్ చేసి కారు నడుపుతున్న వ్యక్తిపై దాడి, స్వల్ప గాయాలు పోలీసులకు ఫిర్యాదు ఇద్దరు అరెస్టు, మరొకరు పరార్**



**రాజేంద్రనగర్, మే 12 (ప్రజా జ్యోతి) :** మద్యం మత్తులో యువకులు హల్చల్ సృష్టించి కారును ఓవర్టేక్ చేసి కారు నడుపుతున్న వ్యక్తి పై దాడి చేసిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు యాదగిరిరావు తెలిపిన వివరాల ప్రకారం తన కారులో కుటుంబ సభ్యులతో కలిసి శంషాబాద్ బస్టాండ్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ దాటిన కొద్ది దూరంలోనే స్కూటీపై వచ్చిన ముగ్గురు యువకులు స్కూటీతో ఓవర్ స్పీడ్ గా వచ్చి ముందుగా వెళుతున్న వాహనాలకు కట్లు కొడుతూ తన కారును ఓవర్ టేక్ చేసి బెదిరింపులకు దిగారు. దీంతో కారు దిగి ఏమైందని అడగగా స్కూటీని ఆపి ముగ్గురు యువకులు బూతులు తిడుతూ, మా అన్నను పిలిస్తే ఇప్పుడే నిన్ను చంపేస్తాడు అంటూ బెదిరింపులకు దిగారు అని తెలిపారు. అందులో ఒక యువకుడు రాయితో తనపై దాడి చేశాడని దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే చేరుకున్న పోలీసులు మద్యం మత్తులో హల్చల్ సృష్టించిన ముగ్గురు యువకుల్లో శ్రీకాంత్, నాగరాజు అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మరో యువకుడు పరార్ అయ్యాడన్నారు. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు యువకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయక మద్యం సేవించినట్లు పోలీసులు గుర్తించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈటెలపై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి

**బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు తెలుగు కృష్ణమోహన్**



**చేవెళ్ల మే 12(ప్రజా జ్యోతి):** మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు తెలుగు కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో కృష్ణమోహన్ మాట్లాడుతూ... ఈటెల రాజేందర్ గురించి మాట్లాడే అర్హత జగ్గారెడ్డికి లేదన్నారు. ఈటెల రాజేందర్ ప్రజల మనిషి ఆయన అంటే పార్టీలకతీతంగా చాలామంది మేధావులు రాజకీయ నాయకులకు ఎంతో గౌరవం అని పేర్కొన్నారు. అలాంటి నిజాయితీ గల ప్రజా నాయకుడిని అగౌరవంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. మీ రాజకీయ జీవితం ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని ఎద్దేవా చేశారు. ఈటెల రాజేందర్ అనుభవంలో జగ్గారెడ్డికి ఆవగింజంత మంచితనం అనుభవం లేదని అన్నారు. జగ్గారెడ్డికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. అనవసర ప్రగల్భాలు మాట్లాడే ముందు ఒకసారి మీ జీవితాన్ని తిరిగేసుకోవాలని గుర్తు చేశారు. ఈటెల రాజేందర్ కు క్షమాపణలు చెప్పాలని లేదంటే బిజెపి కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# లేషియన్ టౌన్‌షిప్ ప్రక్కన కాష్మీర్ జలకన్య ఎగ్జిబిషన్

**కూకట్ పల్లి, మే 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి లోని మలేషియన్ టౌన్‌షిప్ ప్రక్కన ఏర్పాటు చేసిన ప్రాంగణంలో "కాష్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ -2025 నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..కాశ్మీర్‌లో అనుభవించే వాతావరణాన్ని, కళను, సాంస్కృతిని ఇక్కడే మన నగరంలో ఆస్వాదించేలా ఈ ఎగ్జిబిషన్‌ను రూపొందించామని తెలిపారు. ఫిలిప్పీన్స్‌కి చెందిన జలకన్యల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, పిల్లలు, పెద్దల కోసం వినోద రైడ్స్, కొనుగోలుదారుల కోసం ప్రత్యేక షాపింగ్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఎగ్జిబిషన్ ఈరోజు నుండి రెండు నెలల వరకు కొనసాగుతుందని, నగరవాసులు తమ కుటుంబాలతో కలిసి వచ్చి ఈ ప్రదర్శనను తిలకించాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బాలానగర్, మే 12 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సతీమణి ఆవుల రాధిక రెడ్డి, కుమారుడు ఆవుల దీక్షిత్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలని, బస్తీల , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను దత్తత తీసుకోవడం అభినందనీయం

**అన్నం పెట్టిన విశ్వాసంతో అపరిచితులను ఇంట్లోకి రానీయకుండా కాపలా కాస్తాయి**

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, మే 12 (ప్రజా జ్యోతి) :** వీధి కుక్కలను దత్తత తీసుకోవడం అభినందనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పటేల్ కుంట పార్క్ లో జిహెచ్ఎంసి వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా కుక్క పిల్లలను దత్తత తీసుకునేవారికి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి వెటర్నరీ శాఖ వారు నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమం అభినందించదగ్గ విషయం అని అన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వలన అవి ఎంతో విశ్వాసంగా ఉండి దొంగలను, అపరిచితులను ఇంటిలోకి రానియ్యకుండా అవి కాపాలా ఉంటాయని అన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలు మీ ఇంటి నేస్తాలై మీ కుటుంబాన్ని సంరక్షిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు పప్పీస్ ను పార్కులో మార్నింగ్ వాకింగ్ వచ్చేవాళ్ళు దత్తత తీసుకున్నారు. అయితే దత్తత ఇచ్చిన కుక్క పిల్లలను కూడా నెలకి ఒక్కసారైనా వాటి సంరక్షణ ఎలా ఉందో చూడాలని వెటర్నరీ వారికి సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గాజులరామరం సర్కిల్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శీను తదితరులు పాల్గొన్నారు.

# రాందేవరావ్ ఆస్పత్రిలో ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం వేడుకలు

**ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకం**

**కూకట్ పల్లి, మే 12 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నాము. ఈ కార్యక్రమానికి శ్రీమతి లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, హార్టికల్చర్ మరియు రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా హాజరైట్కు ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి ని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మోరే ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదిని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.



# అమర జవాన్లు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు శ్రద్ధాంజలి

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** సైనికుల సాహసంతోనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని ఓల్డ్ సిటీ వాకర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఉమేష్ గౌడ్ అన్నారు. పాక్ భారత్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో 14 మంది పాక్ సైనికులను చంపిన తెలుగు జవాన్ అమరవీరులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు 2 నిముషాలు మౌనం పాటించి జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సైనికులకు వెన్ను దన్నుగా ఉండాలని అమెరికా పర్యటనలో ఉన్న అసోసియేషన్ ముఖ్య సలహాదారు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తన సందేశాన్ని పంపారు. ఆర్య సమాజ్ ప్రచార కార్యదర్శి, జాతీయ యోగ గురువు ఎస్.రామకృష్ణశాస్త్రి అమరవీరుల జవాన్లపై శాంతి గేయాలను పాడారు. ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టి.నరేందర్ రెడ్డి, కె.రఘు, బి.శేఖర్, ఎం.కిరణ్ చారి, ఎస్.సురేందర్, బి.ఆంజనేయులు చారి, ఎం.శశిధర్ చారి, బి.వెంకటేష్, విజయ్ కుమార్, రాజ ప్రభు, బాక్సింగ్ కోచ్ ప్రతాప్, ప్రదీప్ పాల్గొన్నారు.





## అంతారం గ్రామ రెవిన్యూలో అసైన్డ్ భూమి కబ్జా

**- స్థానిక ఎమ్మెల్యే, ఆర్డీవోకు గ్రామస్తుల ఫిర్యాదు**

**చేవెళ్లే మే 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ రెవెన్యు సర్వే నెంబర్ 185లో అసైన్డ్ భూమిని కబ్జా చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో చంద్రకళను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ విషయమై గతంలో కూడా చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్యకు విన్నవించామని పూర్తిస్థాయి చర్యలు తీసుకోలేరని తెలిపారు. 185 సర్వే నెంబర్ లోని భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరారు. స్థానిక ఎమ్మార్వో కృష్ణయ్యను వివరణ అడగగా ఇంతకుముందు సర్వేనెంబర్ 185లో ఫిర్యాదు అందిన విషయం వాస్తవమేనని రెండు మూడు రోజుల్లో సర్వే నెంబర్ 185 లో సర్వే సర్వే నిర్వహిస్తామని తెలిపారు.

## త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు అందజేత ఇన్చార్జి ఎంపీడీవో శైలజ

**ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష సమావేశం**

**యాచారం, మే 12 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడుతున్న ఇందిరమ్మ ఇళ్ల విషయంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్చార్జి ఎంపీడీవో శైలజ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రొసీడింగులు మంజూరయ్యాక చేపట్టే కార్యాచరణ పై అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. ప్రొసీడింగులు మంజూరయ్యాక ఇళ్ల నిర్మాణంలో బాగంగా ప్రధాన అవసర వస్తువు ఇసుక అని రవాణా చార్జీలు లేకుండా ఇసుకను లబ్ధిదారులకు తక్కువ ధరలకే సమకూర్చేలా ఇప్పటికే సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో దోహదపడే ఇంటి పని వారైనా మేస్త్రీలను తక్కువ ధరలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఈ దిశగా అధికారులంతా అర్హులంతా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి పొందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# హెచ్ఏఎల్ క్యాంపస్ లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

**ు డీసీఎం హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్**

**బాలానగర్, మే 12 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పారిశ్రామిక పరిధిలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ క్యాంపస్ లోని హెచ్ఎల్ లో ఉన్న బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో హెచ్ఎల్ లో బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకుని సోమవారం హెచ్ ఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ ఏ ఎల్ డీజీఎమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్ విచ్చేసి బుద్ధుడికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధించిన సూక్తులు ప్రపంచంలో అందరు పాటిస్తున్నారని శాంతిని నెలకొల్పడంలో ఆయనను మించినవారు లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ సియం ఐఆర్ ప్రహలాద్, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ, రికగ్నిసెడ్ రికగ్నైస్డ్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ



అధ్యక్షులు విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్ కుమార్, ప్రధానకార్యదర్శి శశికుమార్, ఏస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చూడమన్, రవికుమార్ ముదిరాజ్, శ్రీనివాస్ బాబు, నాగార్జున, విజయశ్రీ, పద్మ,లక్ష్మణ్, తిమ్మయ్య, విష్ణు, ప్రేమ్, మురళి, రామకృష్ణ, శ్రీధర్, రమేష్, జోగారావు, ప్రవీణ్, రాంబాబు, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు అధికారులకు పట్టవా- బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్



**రాజేంద్రనగర్, మే 12 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలు అధికారులకు పట్టవా అని బీఆర్ఎస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఆదేశాలతో సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని మైలార్దేవుపల్లి కాలనీలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజల సమస్యలపై డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలార్దేవుపల్లి డివిజన్ లో ఎక్కడ చూసినా డ్రైనేజీ పొంగిపొర్లుతుందని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎండాకాలం కావడంతో కాలనీలో నీటి సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజలకు కనీసం తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాలనీలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని జలమండలి అధికారులకు కాలనీ అధికారులు ఫోన్ చేస్తే ఫోన్లు లిఫ్ట్ చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్లోనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఉన్న కాలనీలో ప్రజలు పడుతున్న సమస్యలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకుంటే జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రఘు యాదవ్, మైసిరెడ్డి,రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, చిరంజీవి, జగదీష్, రాజు, భగవాన్, దాస్, ప్రవీణ్, వెంకటరమణ, అశోక్ కుమార్, సందీప్, భాస్కర్, సునీల్, దుర్గేష్, భూదేవి, సరిత పాల్గొన్నారు.

# మురికి నీటి కోసం త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం

**యాచారం, మే 12 (ప్రజాజ్యోతి):** డ్రైనేజీల ద్వారా మురుగు నీరు చేరకుండా త్వరలోనే రైతులకు, గ్రామస్థులకు న్యాయం చేసేలా చర్యలు చేపడుతామని ఇన్చార్జి ఎంపీడీవో శైలజ అన్నారు. నానాక్ నగర్ లో డ్రైనేజీ సమస్యపై గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఆయా వార్డుల్లోని పలు డ్రైనేజీల ద్వారా ప్రభుత్వ పాఠశాల సమీపంలో నిలుస్తున్న మురుగునీరు వరి పొలాల్లోకి చేరుతూ అవరోధంగా మారుతున్నాయన్న కారణంగా పారుతున్న మురికి నీటికి రైతులు అడ్డుకట్ట వేసిన విషయంలో సమావేశం నిర్వహించారు. మురికి నీటి నిల్వలతో తలెత్తుతున్న సమస్యల్ని పలువురు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశం అనంతరం పాఠశాల సమీపంలో నెలకొన్న మురికి నీటిని మాజీ సర్పంచ్ పెద్దయ్య ఇతరులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీల నిర్మాణానికి త్వరలోనే ప్రొసీడింగులు మంజూరు కానున్న ఆయన పేర్కొన్నారు. త్వరలోనే డ్రైనేజీల నిర్మాణం జరగనుందని ఈ విషయంలో రైతులు గ్రామస్తులు ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. పొలాల పక్కన కొంతమేర స్థలం ఉందని ఆ స్థలంలోకి



మురికి నీటిని వదిలేలా తీర్మానించామని ఇందుకు రైతులు సముకత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఎఈ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



## హలో కళాకారుడా..చలో యాదగిరి గుట్ట

**కుత్బుల్లాపూర్ మే 12(ప్రజా జ్యోతి):** ఈనెల 17వ తారీఖున యాదగిరిగుట్టలో జరిగే నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని అందరు నిరుద్యోగ కళాకారులు తరలిరావాలని నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత దరువు అంజన్న పిలుపునిచ్చారు, మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో కరపత్రాన్ని విడుదల చేశారు, ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు వస్తాయని ఆశతో తిండి తిప్పలు లేకుండా ఉద్యమాలు కొనసాగిస్తున్నారని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇగో అగో అని 10 సంవత్సరాలు గడిపిందని ఈ కాంగ్రెస్ పాలనలోనైన మాకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కళాకారులు మీసాల గణేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రైజ్ కంట్రోల్ కమిటీ సమావేశం

**- సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్**

**చేవెళ్ల మే 12(ప్రజా జ్యోతి):** పేదవాడి సొంతింటి కలను సహకారం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లపై చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ప్రైజ్ కంట్రోల్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య చేవెళ్ల మున్సిపల్ కమిషనర్, ఏఈ పిఆర్, ఏపిఓ, చేవెళ్ల మేస్త్రీలు సమావేశం అయ్యి ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షా నిర్వహించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ మంజూరు చేస్తామని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయడం, ఇంటికి సంబంధించిన మిగతా మెటీరియల్ కు ధరలు అందుబాటులో ఉండే విధంగా, ఇళ్ల నిర్మాణం చేపట్టే మేస్త్రీలు తక్కువ ధరలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని చర్చించారు.

## విత్తనాలు ఎరువులు కొనుగోలులో బిల్లులు తీసుకోవాలి

**యాచారం, మే 12 (ప్రజాజ్యోతి):** అన్నదాతలు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా సోమవారం మేడిపల్లి రైతు వేదిక వద్ద రైతులు తమ వ్యవసాయంలో చేపడుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో డా.రజనీకాంత్, డా. అరుణ శ్రీ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. యూరియా ఎరువుల వాడకం వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలు రైతులకు వివరించారు. సాగులో నీటి ప్రాముఖ్యత అత్యంత ఆవశ్యకమని సాగులో నీటి వినియోగ సమర్థత, వరి పంటలలో పంట వైవిధ్యీకరణ, వాతావరణ పరిరక్షణకు మొక్కల నాటకంపై ఎలా దోహదపడుతుందన్న అంశాలపై రైతులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. సాగులో నీటి వినియోగం అత్యధికంగా ఉంటుందని నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే నీటి సంరక్షణకు ముఖ్యమైన వనరుగా భావించాలని సూచించారు.

# 2025 మే 20 నాడు దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

**బిఆల్ ట్రేడ్ యూనియన్స్**

**కుత్బుల్లాపూర్ మే 12(ప్రజా జ్యోతి):** జాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మరియు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియా లలో 20 మే 2025 కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బాచుపల్లి ఏరియాలోని సిఐటియు, ఎఐటియుసి, ఐ ఎన్ టి యుసి యూనియన్ల సమావేశం ప్రగతి నగర్ లోని సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ , ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యేసు రత్నం , ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి విజయ్ చంద్ర , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు పి పెంటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు కేంద్ర ప్రభుత్వం హాని తలపెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారి దోపిడీని




తీవ్రతరం చేసే దానికోసం పనిచేస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మికుల ముందున్న తక్షణ కర్తవ్యం గా భావించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని,ఈ సమ్మె పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేదానికి కృషి చేయాలన్నారు. తదనంతరం 20 25 మే 20 జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముఖ లింగం, ఏఐటీయూసీ నాయకులు తిరుమల రావు తదితర స్థానిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

**సంగారెడ్డి , మే 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి 65 (%చీఎ%-65) విస్తరణ పనులపై సమీక్ష సమావేశం జరగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ... జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. %దీఎజూ% రోడ్ నుంచి పోతారెడ్డి పల్లి వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు.జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని,జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర




సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. దసంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, %చీనాూ×% ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గత ధరణి లో సాంకేతిక నిషేధిత భూమి

**నేటి భూ భారతిలో రైతు సొంత భూమి.**

**ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి**

**సంతోషం వ్యక్తం చేసిన రైతు ,రైతు కుటుంబ సభ్యులు**

**సంగారెడ్డి , మె 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చునూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టా భూమి ఉంది. అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది. ఆ రైతు సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాసంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టం తో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరింపజేశారు. పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు. 2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉందన్నారు జిల్లా కలెక్టర్ గారికి రైతు బేగారి చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజావాణి లో కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**ప్రజావాణిలో ( 73 ) దరఖాస్తుల స్వీకరణ**



**సంగారెడ్డి , మె 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ తెలిపారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లురెవెన్యూ మాధురి, చంద్ర శేఖర్, డిఆర్ఓ పద్మజారాణి, ఇతర అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అనుసరించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు అన్నారు. యోమెట్రిక్ హాజరు కోసం ఇంకా రిజిస్టర్ చేసుకొని అధికారులు ఎవరైనా ఉంటే త్వరగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరు అనుసరించకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య

- దుర్వాసన వస్తుందని ఇంటి యజమాని సమాచారం ఇవ్వడంతో వచ్చిన కుటుంబ సభ్యులు
- కుళ్ళిన శవం చూసి మూడు రోజుల క్రితం మరణించి ఉంటాడని అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు



**ఘట్కేసర్, మే 12 (ప్రజా జ్యోతి) :** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన గుంటుకు శ్రీశైలం(45) బ్రతుకుతెరువు కోసం ఘాట్కేసర్ బాలాజీ నగర్ లో ఓ ఇంటిలో అద్దెకు కుటుంబంతో ఉంటున్నాడనీ, భోగారంలో లిక్కర్ గోడౌన్ లో పనిచేసేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కూతురు ఇచ్చిన సమాచారం ప్రకారం తన తల్లి తండ్రికి వచ్చిన మనస్పర్ధల వల్ల కొన్ని నెలలుగా ఒంటరి జీవితం గడుపుతున్నట్లు తెలిపింది. కాగా ఇంట్లో నుండి దుర్వాసన వస్తుందని స్థానికులు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు అక్కడికి వచ్చి స్థానికుల సహాయంతో తలుపు తెరిచి చూడగా తండ్రి చున్ని సహాయంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపింది. గోడౌన్ లో పని చేసే తోటి వారు ఇచ్చిన సమాచారం ప్రకారం శ్రీశైలం కొన్ని నెలల క్రితం పెద్ద కుమార్తె సోహానా వివాహం చేశాడని, తరువాత డిపోలో అతని ఉద్యోగం వేరే వ్యక్తికి అమ్మేశాడని, తద్వారా వచ్చిన డబ్బును చిన్న కూతురు పేరు మీద బ్యాంక్ లో ఫిక్స్ చేశాడని, భార్య భర్తల మధ్య కొన్ని మనస్పర్ధల కారణంగా ఒంటరిగా ఉండడంతో అతను జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడని ఎప్పుడూ నవ్వుతూ అందరితో మాట్లాడే వ్యక్తి ఇలా చనిపోవడం చూసి మిత్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే12 (ప్రజా జ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు చింతలకుంటలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పటాకులతో ఫ్లెక్సీలతో అందంగా అలంకరించారు. కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రవీందర్ గౌడ్‌ను సన్మానించారు.కేక్ కట్ చేసి పూలమాలలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షులు,బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.నాయకత్వ లక్షణాలతో కూడిన రవీందర్ గౌడ్ మరింత ముందుకెళ్లాలని, బీజేపీ బలపడేలా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, కృషి ప్రశంసనీయమని నేతలు పేర్కొన్నారు. వృద్ధులు, యువతతోపాటు మహిళలు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయతతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, నీలా అంజన్ కుమార్ గౌడ్,నాయిని శ్రీకాంత్ రెడ్డి,నక్క రాజేష్ గౌడ్, చిట్టిప్రోలు రవి కుమార్ , అరుణ్ జోగి, గంగాపురం రామాంజనేయులు గౌడ్, కాటం క్రాంతి గౌడ్, కొత్త మనోజ్ గౌడ్, కాకర్ల చైతన్య గౌడ్, నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## గీత గణేషన్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో మహాదేవ్ ట్రస్ట్ సేవలు

**సాంఘిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న మహదేవ్ ట్రస్ట్ సేవా సమితి**

**సేవా కార్యక్రమాలు చేయడమే ప్రధాన ధ్యేయం.... మహదేవ్ ట్రస్ట్**

**భవిష్యతులో నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా అడుగులు**

**కూకట్ పల్లి,మే 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డ మహాదేవ సేవ ట్రస్ట్ పలు ఉత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ వారి 25వ వార్షికోత్సవ కార్యక్రమంలో మహాదేవ్ సేవా ట్రస్ట్ ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫౌండర్ గీతా గణేషన్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం రవీంద్ర భారతి లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమనికి వాలంటరీగా మహాదేవ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు సేవలందించారు. వాలంటీర్ గా సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ జనరేషన్ వారు మన భారత సంస్కృతిని మర్చిపోతున్న తరుణంలో ఫౌండర్ గీతా గణేశన్ పిల్లలకు భారత సంస్కృతి భరత నాట్యం నేర్పించడం చాలా మంచి విషయం, తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించడం చాలా గర్వకారణం, వీళ్ళందరికీ ట్రస్ట్ తరపున నమస్కారములు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సముద్రాల వేణుగోపాల చారి, సినీ యాక్టర్స్ తనికెళ్ల భరణి, వినయ్ వర్మ తదిరులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు, కొండపల్లి రాకేష్, హరి కురునాథ్ ,శివరాజు, సుజాత, ప్రసన్న, సునీత తదిరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా హయత్ నగర్ పోలీసుల భారీ ర్యాలీ

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 12 (ప్రజా జ్యోతి)** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు దేశ రక్షణలో భాగంగా వివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం నుండి విజయవాడ జాతీయ రహదారిపై కొవ్వొత్తులు చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు దేశ రక్షణ కోసం వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన తెలుగుజాతి ముద్దుబిడ్డ మురళి నాయక్ కు, ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భరతమాత ముద్దుబిడ్డలకు ఈ సందర్భంగా వారు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన ముద్దుబిడ్డ కుటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉంటారన్నారు. భారతదేశ ప్రజల జోలికి వస్తే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వీర జవాను అసువులు బాసిన దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని అన్నారు. భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడు సైనికుడిగా మారి ఉగ్రవాదాన్ని రూపుమాపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అనంతరం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చూపించిన ట్రయల్ కె పాకిస్తాన్ ఉగ్రవాదం తోకముడిచిందని, ప్రపంచ పటంలో పాకిస్థాన్ కనుమరుగు చేసే వరకు విశ్రమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.





# బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఎల్బీనగర్ మాజీ బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బొంగు రఘు గౌడ్ షకీల్ మీర్జా రామాంజనేయులు గౌడ్ జోగి తదితరులు పాల్గొంటున్నారు

# ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

**-నేటి ప్రజావాణికి 37 ఫిర్యాదులు**

**-జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్**



**నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంతో ప్రజల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు తెలిపారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ భవనం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 37 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

**గద్వాల మే 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి పిర్యాదులను పోలీస్ అధికారుల సమక్షంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పరిశీలించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ,డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్,ఆలంపూర్,శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని,ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్,ఎస్ హెచ్ ఓ



లను,పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.సోమవారం వచ్చిన ఫిర్యాదులలో వడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు,భూ వివాదాలకు సంబంధించిద-02 ఫిర్యాదులు, హోటల్ ను కూల్చాడని -01 ఫిర్యాదు,ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి:జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ

**గద్వాల మే 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మల్దకల్ మండలం విఠలాపురం గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలకు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం,బాల కార్మికులను నిర్మూలించడం,వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ మాట్లాడుతూ, బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని,చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని,బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు.బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు.బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని,అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు,బాలలపై ఏవిధమైన వేధింపులు,అకృత్యాలు,హింస జరగకుండా ఉండటంతో పాటు



పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద ఉందని అన్నారు.బాల్య వివాహాలు,బాల కార్మికులు,బాలల పై జరిగే శారీరక,మానసిక, లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైతన్యం అవ్వాలని,ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్,ఉమెన్ హబ్ చిట్టెమ్మ,చైల్డ్ లైన్ కళావతి,ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు .

# ఇసుక అక్రమ రవాణా ను నిలుపుదల చేయాలని ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు

**ఆర్టిఐ యాక్టివిటీస్ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్**

**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) మే 12:** మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలం కన్మనూరు శివారు పెద్దవాగు నుండి నేషనల్ హైవే పేరిట అనుమతులు తీసుకొని రోజుకు వందల టిప్పర్ల ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు... పేరూర్ దగ్గర రాజీవ్ కెనాల్ బ్రిడ్జి దగ్గర ఇసుక త్రవ్వకాలు చేపట్టడంతో బ్రిడ్జి కూలిపోయే పరిస్థితిలో ఉంది ...రేకులంపల్లి గ్రామ ప్రజలు ఇసుక తవ్వితే భూగర్భ జలాలు అడుగంటుతాయని ఇసుక రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేయగా ఇసుక కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారు ,ప్రధాన పత్రికలలో వార్త వచ్చిన ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు ... పెద్ద వాగు పక్క నున్న రైతులు గోస పట్టించుకునే నాధుడే లేరని తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,, ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేస్తూ పేరూరు కెనాల్ కాలువ నీళ్లు వెళ్లే బ్రిడ్జి ప్రమాద స్థితిలో ఉంది కాబట్టి కాపాడాలని కోరుతూ ఆర్టిఐ యాక్టివిటీస్ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ ఇసుక రవాణాను నిలిపివేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.





# ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలి

ఇందిరమ్మ ఇల్లు అరులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బాల్ నరసింహ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఉదయం టీఎన్జీవోస్ భవన్ సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బాల్ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరు పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎంత మందికి మంజూరయ్యాయో గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డు పై లిస్ట్ వేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి నిరుపేద యువకులకు సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఆగష్టు మొదటి వారంలో సిపిఐ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి ఫయాజ్ కేశవులు గౌడ్ వార్ల వెంకటయ్య ఈర్ల చంద్రమౌళి ఇందిరా విజేయుడు నరసింహ శంకర్ గౌడ్ డాక్టర్ శ్రీనివాస్ పులిజాల పరశురాం బాల మురళి తుమ్మల శివుడు శివ శంకర్ గద్దం శ్రీను లక్ష్మీపతి బిజ్జ శ్రీనివాస్ కిరణ్ బొల్లెద్దుల శ్రీనివాస్ మర్యాద వెంకటయ్య మధు ప్రేమ్ పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను విజయవంతగా నిర్వహించాలి

**నాగర్ కర్నూల్,మే 12 ప్రజా జ్యోతి :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను నిర్వహించాలని కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా,ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా,వారి నైపుణ్యాలను ల భవిష్యత్తుకు దోహదపడుతుందని శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులు,తమ పనితీరును మెరుగుప రుచుకోవడం ద్వారా, విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీవరకు,రెండో విడత శిక్షణ 19 నుంచి 23 వరకు,మూడో విడత ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శిక్షణ తరగతుల ఇన్చార్జిలు,జిల్లా రిసోర్స్ పర్సన్ల సంసిద్ధత సమావేశాన్ని సోమవారం డిఇఓ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రారంభం కానున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు అవసరమైన సదుపాయాలను కల్పించి శిక్షణా తరగతులను విజయవంతంగా కొనసాగించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఉపాధ్యాయులు రోజూ ఉదయం 9.30 గంటలకు శిక్షణ తరగతులకు విధిగా హాజరు కావాలని, డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లైఫ్ స్కిల్లింగ్ అవుట్కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. బిజినపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు,తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం,ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులకు,కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎమ్మార్పీలకు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు.శిక్షణకు డిఇఓ డైరెక్టర్గా,కోర్సు కోఆర్డినేటర్లుగా మండల విద్యాధికారులు,క్వాలిటీ కోఆర్డినేటర్గా సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని శిక్షణ తరగతులు మరింత ప్రతిభను ప్రదర్శించేలా సాగించేలా రివర్స్ పర్సన్లు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను నేరుగా పాఠశాలల్లో అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న 3513 మంది వివిధ ఉపాధ్యాయులు



శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు మెరుగైన విద్యా అభ్యాసన సామర్థ్యాలను సాధించడంకోసం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని,తద్వారా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా సంసిద్ధం కావాలన్నారు.విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ, సామర్థ్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో పరస్పరం చర్చించుకుని నేర్చుకునే పద్ధతిని అలవరచుకోవాలన్నారు. కార్యక్రమం లో జిల్లా నోడల్ అధికారి కురుమయ్య,అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్,సీఎం బరపటి వెంకటయ్య,జిసిడిఓ శోభారాణి,టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,ఏయస్ఓ మురళీధర్ రెడ్డి, కల్వకుర్తి,తాడూర్,తెలకపల్లి యంఈఓలు శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,శిక్షణ తరగతుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను నిర్వహించాలి - డిఈఓ రమేష్ కుమార్లి

**నేటి నుంచి టీచర్ల కువృత్యంతర శిక్షణా తరగతులు**

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులు, తమ పనితీరును మెరుగుపరుచుకోవడం ద్వారా, విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీవరకు, రెండో విడత శిక్షణ 19 నుంచి 23 వరకు, మూడో విడత ఈ నెల వారి27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్,ట్రాక్టర్ పట్టివేత:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** మే12:నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను టాస్కోర్స్,మద్దూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఎక్కమేడు గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డ్రైవర్ ఏ. వీరప్ప, ఓనర్ ఎం. జయరాం,కోయిలకొండ మండలానికి చెందిన వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను భూనీడు గ్రామ శివారులో మద్దూర్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి బూనీడు కు చెందిన ట్రాక్టర్ ఓనర్ హన్మీ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో బ్యాంకర్లది కీలక పాత్ర

**15వ తేది లోపు తాత్కాలిక అర్హత గల అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలి:ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 12 (ప్రజా జ్యోతి):** రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లది కీలక పాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జే.ఎం.యల్.బి. సి. సమావేశానికి హాజరయ్యారు. రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలను వివరించారు. బ్యాంకు నిబంధనల ప్రకారం అభ్యర్థుల అర్హతను ధ్రువీకరించే డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలని 15వ తేది లోపు తాత్కాలిక అర్హత గల అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని తదుపరి ప్రక్రియ కోసం ప్రతి రోజు సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎల్డిఎం విజయ్ కుమార్, ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, డీఎండబ్ల్యూఓ రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం పి. డి. ఓ. రమేష్ కుమార్, ఎస్. బి. ఐ. కన్వినియర్, బ్యాంకర్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.




## ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి:జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** మే12:నారాయణపేట జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను ప్రజావాణి ద్వారా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే అందుకు సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## భూ భారతి'కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న సర్వే నెంబర్లకు నోటీసులు జారీ:ఆర్ఐ అమరేందర్

**ఖాజీపూర్ గ్రామంలో 100 మంది రైతులకు నోటీసులు పంపిణీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి:** మే12:నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆర్ఐ అమరేందర్ పరిశీలించి భూభారతి కార్యక్రమంలో గ్రామస్థాయిలో దరఖాస్తు చేసుకున్న 100 మంది సర్వే నెంబర్లకు నోటీసులు జారీ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు,ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి ఇంటికి వెళ్లి ఆర్ఐ అమరేందర్ నోటీసులు పంపిణీ చేశారు.రైతులు భూ సమస్యలు ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఐ అమరేందర్ సూచించారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 5 రోజులు జైలు శిక్ష

**ప్రజల ప్రాణాలను రక్షించడం మా ప్రధాన లక్ష్యం**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 12:** మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 5 రోజులు జైలు శిక్ష విధించనున్నట్లు ప్రజల ప్రాణాలను రక్షించడం మా ప్రధాన లక్ష్యమని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని బోయపల్లి గేటు లో జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశానుసారం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురు వ్యక్తులపై సోమవారం నాడు 2 వ జే ఎఫ్ సీఎం కోర్టు జడ్జి ఆర్ శశిధర్ ఆ వ్యక్తులను విచారించి ఒక వ్యక్తికి 5 రోజులు జైలు శిక్ష విదించగా ఇంకొకరికి 2000 వేల రూపాయలు జరిమానా విధించినట్లు వారు తెలిపారు. మిగతా ఇద్దరికీ తలసరి రూపాయలు 1000 రూపాయల చొప్పున నగదు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. డ్రంకెన్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రాణాలను రక్షించడం నా యొక్క లక్ష్యమని మద్యం సేవించి వాహనం నడిపితే తమకే కాకుండా ఇతరుల జీవితాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని మేము ఎప్పటికప్పుడు చెకప్ చేస్తూ కఠినమైన చర్యలు తీసుకుంటామని సేవించి వాహనం నడిపితే తగిన శిక్షలకు గురవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 12:** ప్రజావాణితో సత్వర సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు సోమవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి సుమారుగా 96 ఫిర్యాదులు వివిధ సమస్యలపై స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు వారి సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ఫిర్యాదుదారులు ప్రజలు పాల్గొన్నారు.



# తరుగు పేరుతో మోసం



**నర్వ మే - 12 ప్రజా జ్యోతి :** నారాయణపేట జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో విధిస్తున్న కోత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపియం నారాయణపేట జిల్లా కార్యదర్శి యం వెంకట్ రాం రెడ్డి అన్నారు.సోమవారం రోజు నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్ మండలం పసుపుల వద్ద ఉన్న సాయిరాం పారాబైల్డ్ రైస్ మిల్లును, నర్వ మండలం రాంపూర్ గేట్ వద్ద ఉన్న సాయిరాం రైస్ మిల్లును సందర్శించి రైతుల ను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు చేశారు.రైతులు వారి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మిల్లర్లు తేమ, తాలు శాతం ఎక్కువగా ఉందనే నెపంతో నర్వ మండల పరిధిలోని రాంపూర్ లోని మిల్లులో క్వింటాలుకు ఆరు కిలోల వరకు తరుగు తీస్తుండగా,మరికల్ లోని బాలాజీ పోరా బాయిల్డ్ రైస్ మిల్ లో ఏకంగా ఎనిమిది కిలోలు తరుగు తీస్తుండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.మిల్లర్లు చెప్పిన ప్రకారం తరుగుకు అంగీకరిస్తే ధాన్యాన్ని పరిశీలించి దించేందుకు ఒప్పుకొని వెనువెంటనే కాంటాలు వేస్తుస్తున్నారని,తరుగుకు అంగీకరించని రైతుల ధాన్యం కాంటా చేయకుండా మీ దాన్యం మాకు వద్దు ఇతర మిల్లులకు తీసుకెళ్లండి అని దబాయిస్తు రిటర్న్ పంపిస్తున్నారని తెలిపారన్నారు. తరుగుకు అంగీకరించని రైతుల ధాన్యాన్ని కోనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా కూడ ఎవరు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.

**ఆరు కిలోల కోత తప్పని పరిస్థితి...**

నారాయణపేట జిల్లాలో మిల్లర్లు ధాన్యం కొనుగోళ్లలో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని,తేమశాతం ఉందని,తాలు ఎక్కువగా వస్తోందనే నెపంతో ధాన్యంలో కోత విధిస్తున్నారని వివరించారు.ఇటీవల వర్షాల నేపథ్యంలో ధాన్యంలో తాలుశాతం పెరిగిందని,కాంటామేరకు ధాన్యం తీసు కుంటే నష్టపోతామని అంటున్నారని రైతులు చెబుతు న్నారు.క్వింటాలుకు ఆరు కిలోల తరుగుకు అంగీకరిస్తేనే ధాన్యం తీసుకుంటామని చెబు తున్నారని వాపోతున్నారు.ప్రధా నారాయణపేట,నర్వ( రాంపూర్), కృష్ణ,మిల్లుల వద్ద ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది.ఇప్పటికే రోజుల తరబడి కొనుగోళ్లు లేకపోవడం,పంట చేతికందే సమయంలో అకాల వర్షంతో గింజలు రాలి పోవడం వంటి కారణాలతో రైతులు నష్టపోయారు.ఇప్పుడు గత్యంతరం లేక మిల్లర్లు అడిగిన మేర తరుగుకు అంగీకరించి, ధాన్యాన్ని ఇచ్చేస్తున్నామని చెబుతున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ,అవి నామమాత్రంగా మారాయి.అక్కడ కాంటాలు వేయకుండా నేరుగా మిల్లులకు ధాన్యం పంపి,అక్కడే కాంటా చేసి,ఆ బిల్లులను కొనుగోలు కేంద్రాల వద్ద నమోదు చేస్తున్నారు.

దాంతో ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు అడిందే ఆట,పాడిందే పాటగా మారింది.ఆరు కిలోల వరకు తరుగు పేరుతో కోత విధిస్తుం డడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కళ్లెదుటే తరుగుపేర రైతులు నష్టపోతున్నా,అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఇంత జరిగినా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తించినట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏంటో అన్నారు.కలెక్టర్ సహా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం తరుగుపై మిల్లర్లను కట్టడి చేస్తేనే రైతులకు మద్దతు ధర దక్కుతుందని,ఈదిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీరప్ప పండులో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మే 12దప్రజా జ్యోతి :** తిమ్మాజీపేట మండలం బాజీపూర్ గ్రామ శివారు లో ఉన్న వెలుగొండ గ్రామానికి చెందిన యాదవ సోదరుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప పండుగను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బీరప్ప స్వామి పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి :** తిమాజీ పేట్ మండలం బాజీపూర్ గ్రామంలో బిజినపల్లి మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన కురుమ యాదవ సోదరుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి వారి పండుగలో నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి పాల్గొని పూజలు నివాహించారు.ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి కి యాదవ సోదరులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.